# విజయవాడ నగర పోలీసు కమిషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** తేదీ :**19.10.2021**

## పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భముగా ట్రాఫిక్ మళ్లింపు

ది:21-10-2021న ఉదయం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంసందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రులు, ఇతర ముఖ్య అతిధులు వచ్చు సందర్భముగా ఈ క్రింది పేర్కొనబడిన ముఖ్య కూడళ్లలోప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండు నిమిత్తం 21-10-2021 ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ట్రాఫిక్ ను ఆ చుట్టుప్రక్కలకు దారి మళ్ళించడం జరుగుతుంది. కావున ప్రజలందరు సహకరించవలసిందిగా మనవి.

**సాదారణ ప్రజలకు సూచనలు:**

1. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు కంట్రోల్ రూమ్ వైపు నుండి బెంజ్ సర్కిల్ వైపుకు వెళ్ళు అన్నీ వాహనములను.
   - ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్ , దీప్తి సెంటర్ పుష్పా హొటల్ , జమ్మిచెట్టు సెంటరు, సిద్ధార్థ జంక్షను మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లింపబడును.
   - ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి బందర్ లాకులు, రాఘవయ్య పార్క్, పాత ఫైర్ స్టేషన్ రోడ్, అమెరికన్ హాస్పిటల్, మసీద్ రోడ్ ,నేతాజీ బ్రిడ్జ్, గీతానగర్, స్క్యూ బ్రిడ్జ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు పంపబడును.
2. బెంజ్ సర్కిల్ వైపునుండి బందర్ రోడ్ లోనికి వచ్చు వాహనములను బెంజ్ సర్కిల్ నుండి ఫకీర్ గూడెం – స్క్యూ బ్రిడ్జ్ - నేతాజీ బ్రిడ్జ్ - బస్టాండ్ వైపుకి మళ్ళించడం జరుగుతుంది .
3. రెడ్ సర్కిల్ నుండి ఆర్.టి.ఎ. జంక్షన్ మరియు శిఖామణి సెంటర్ నుండి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విదమైన వాహనములు అనుమతించబడవు.
4. బెంజ్ సర్కిల్ నుండి డి.సి.పి. బంగ్లా కూడలి వరకు**( యం. జి. రోడ్ నందు )** ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతింపబడుదురు.

**ఆర్. టి.సి. బస్సులు మళ్లింపుల మార్గము:**

1. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఆర్.టి.సి "వై" జంక్షను నుండి బెంజ్ సర్కిల్ వైపుకు ఆర్.టి.సి బస్సులు అనుమతించబడవు.
2. ఆర్.టి.సి. "వై" జంక్షను నుండి బందరు రోడ్డు మరియు రూట్ .నెం.-5 లో వెళ్ళు ఆర్.టి.సి. సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్ళి అక్కడనుండి బెంజ్ సర్కిలు వైపుకు వెళ్లవలయును.

**ఆహ్వానితులకు ప్రత్యేక సూచనలు**

**"పాస్ కలిగిన ఆహ్వానితుల సౌకర్యార్థం, వారి వాహనములు ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంకు వచ్చు మార్గములు, ప్రవేశించవలసిన ద్వారములు మరియు పార్కింగ్ ప్రదేశములు ఈ క్రింది విదముగా కల్పించడమైనది.**

1.'' **సాదారణ ఆహ్వానితులు** గేట్ నెం.-6 (వాటర్ ట్యాంక్ రోడ్) నుండి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన వాలీబాల్ కోర్ట్ వద్ద గల స్థలములో వాహనాలు పార్కింగ్ చేయవలెను.

2. AIS అధికారులు, రాజకీయ నాయకులు మరియు పాత్రికేయులు గేట్ నెం.-2 నుండి ప్రవేశించి అక్కడ నిర్దేశించిన పార్కింగ్ నందు వాహనములను పార్క్ చేయవలెను.

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం కోవిడ్-19 నియమ నిబంధనలను అనుసరించి జరుపుటకు ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది.

--x--